# కథ

# మరో మనిషి

బయుట వాతావరణం ప్రశాంతం వుంది. ఆహ్లాదకరంగా వుంది. ఎలాంటి మనసునైనా పరవశింపజేసే వున్నాయి చల్లని గాలీ, తెల్లని వెన్నెలా. కానీ సునీత మనసు మాత్రం జిబిజిగా వుంది. కల్లోలంగా వుంది. సహజంగా ప్రకృతి అంటే ఇష్టపడే సు తకు అంత చల్లని వాతావరణంలో కూడా చెమటలు పడుతున్నాయి. అప్పుడే వ చ్చిన ఫోన్ గురించీ, అందులో మాటాడిన వ్యక్తి గురించీ ఆమె ఆలోచిస్తున్నది. లా ఫోన్ రావటం ఆమెకు మొదటిసారి కాదు. పది పదిహేనుసార్లు అలా వచ్చి ంటుంది. ఫోను మళ్ళీ రింగయింది.

''హలో!'' చిన్న స్వరంతో అంది సునీత.

''సునీతా!'' అదే స్వరం. సునీతలో కలవరం మొలయింది. ఏం మాట్లాడాలో అర్థం కాలేదామెకు.

''మాట్లాడవేం సునీతా! బావున్నావా! నిన్ను చూ చాలా రోజులైంది. కనీసం నీ అందమైన గొంతైనా విం మనీ..''

సునీత స్తబ్దురాలై వింటోంది.

''ఎలా వున్నావు సునీతా? కనీసం నీ గొంతైనా వినకుండా వుండలేని నేను, నిన్ను చూడకుండా ఇన్నాళ్ళనుంచీ ఎలా వున్నానో నాకే ఆశ్చర్యంగా వుంది. నిజంగా నీమీద నాకెంత ప్రేమో తెలుసా? అనుక్షణం నా మదిలో నువ్వే! ఏ పనిచేసినా, ఎక్కడున్నా నిన్నుగూర్చే ఆలోచన..''

సునీత మొహం నుండి చెమటలు కారటం ఆరంభించాయి. రిసీవర్ పట్టుకున్న చేయి వణకసాగింది.

''శంకర్ ఇంట్లో లేడా! ఒక్కర్తివీ ఏం చేస్తున్నావ్? కనీసం నా గురించి ఒక్కసారైనా ఆలోచిస్తావా? రియల్లీ అయ్ లవ్ యూ సునీతా! నాకూ పెళ్ళైపోయినా నీమీద ప్రేమ తొలగటం లేదు..'' సునీత మరి భరించలేకపోయింది.

పెళ్ళైన తొలిదినాల్లో శంకర్ గూర్చి ఆలోచించింది ఆమె. ఎలా వుంటుందో కొత్తకాపురం అని బెంగపడేది. కానీ, శంకర్ ప్రేమ, లాలన ఆమెను ముగ్ధురాల్ని చేశాయి. అన్నిటికంటే అతని మనసు, సంస్కారం ఆమెకు ప్రియమైనాయి. అన్నీ బాగున్నా అప్పుడప్పుడూ ఫోన్‌లో ఈ అపశ్రుతులు. పెళ్ళైన కొత్తలో శంకర్ క్యాంపుకని వెళ్ళినపుడు వచ్చింది ఫోన్ ఒకసారి.

''షటప్. పెళ్ళైనదాన్తో యిలా మాట్లాడ్డానికి సిగ్గుగా లేదూ. మీ ఆవిడతో ఇంకెవడైనా యిలా మాట్లాడితే ఎలా వుంటుందో ఆలోచించు'' మనసు కూడదీసుకుని పలికింది.

''నాకేం అభ్యంతరం లేదు. ఎవరెలా పోయినా నాకు నువ్వు కావాలి! నీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేస్తోంది. నువ్వు లేకుండా నేను బ్రతకలేను. శంకర్‌కన్నా నిన్ను ఎంతో బాగా చూసుకుంటా! అన్నివిధాలా అతనికన్నా మెరుగైనవాణ్ణి! నిన్ను పువ్వుల్లో పెట్టి పూజించుకుంటా..''

''ఛీ..రాస్కెల్! ధైర్యం వుంటే ఆయనొచ్చారు. మాట్లాడు'' గట్టిగా అరిచింది సునీత. వెంటనే ఫోను డిస్కనెక్టయింది.

ఫోను పెట్టేసిన సునీతకు విపరీతమైన ఏడుపొచ్చింది. భయంగానూ అసహ్యంగానూ అనిపించింది. దిండులో మొఖం పెట్టుకుని ఏడవసాగింది.

మళ్ళీ ఫోను రింగయింది. తృళ్ళిపడింది సునీత. కళ్ళు తుడుచుకుని, గొంతు సరిచేసుకుని రిసీవర్ ఎత్తింది నెమ్మదిగా.

''హలో..సునీ..'' అది శంకర్ గొంతు.

హమ్మయ్య! అనుకుని తానూ పలికింది.

''వేగంగా వచ్చేయండీ. నాకు భయంగా వుంది. ఒంటరిగా వుండలేకపోతున్నాను ప్లీజ్..''

''ఏంటి సునీ! ఏమయింది? చిన్నపిల్లలా అంటున్నావు! మీటింగ్ యిప్పుడే పూర్తయింది. ఒక్కగంటలో నీ ముందుంటాను. సరేనా?'' అనునయంగా అన్నాడు శంకర్.

''మళ్ళీ ఆ రాస్కెల్ ఫోన్ చేశాడండీ''

''వాడా! అందుకోసమేనా అంత నెర్వస్‌గా ఫీలవుతున్నావు. నేనొచ్చేస్తున్నాగా. టేకిట్ ఈజీ! ఫోన్ పెట్టేయనా!''

''సరే!'' ఫోన్ పెట్టేసి ముఖం కడుక్కుని నీట్‌గా తయారై శంకర్ కోసం ఎదురు చూడసాగింది.

సునీతకు పెళ్ళైన దగ్గర్నుంచీ ఈ ఫోను సమస్య మొదలైంది. శంకర్ ఓ కంపెనీలో డెవలప్‌మెంట్ ఆఫీసరు. ఫీల్డులో ఎక్కువగా తిరగవలసిన ఉద్యోగం! ఇంట్లో ఫోనూ, వెహికల్ వంటి సౌకర్యాలున్నా భార్యతో పూర్తికాలం గడపలేని పరిస్థితి శంకర్‌ది. ఫ్రెండ్ పెళ్ళికని వెళ్ళి సునీతని చూసి ఆమె అందచందాలకు ముగ్ధుడై తల్లిదండ్రుల దగ్గర పట్టుబట్టి ఆమెనే పెళ్ళి చేసుకున్నాడు.

చూపులు తిప్పుకోలేని సౌందర్యం ఆమెది.

బంగారు ఛాయ, కొటేరేసిన ముక్కు, చిన్ని గడ్డం, నవ్వితే సొట్టలుపడే బుగ్గలు, సన్నని నడుము, దాన్ని మరీ చిన్నదిగా చేసి చూపే సౌందర్య సంపద వెరసి సునీత.

పెళ్ళైన తొలిదినాల్లో శంకర్ గూర్చి ఆలోచించింది ఆమె. ఎలా వుంటుందో కొత్తకాపురం అని బెంగపడేది. కానీ, శంకర్ ప్రేమ, లాలన ఆమెను ముగ్ధురాల్ని చేశాయి. అన్నిటికంటే అతని మనసు, సంస్కారం ఆమెకు ప్రియమైనాయి.

అన్నీ బాగున్నా అప్పుడప్పుడూ ఫోన్‌లో ఈ అపశ్రుతులు. పెళ్ళైన కొత్తలో శంకర్ క్యాంపుకని వెళ్ళినపుడు వచ్చింది ఫోన్ ఒకసారి.

''సునీతా! బాగున్నావా!'' ఆశ్చర్యపోయింది అపరిచిత వ్యక్తి గొంతు.

''ఎవరు మీరు?'' ప్రశ్నించింది.

''మరిచిపోయావా! చదువుకునే రోజుల్లో నన్ను ప్రతీరోజూ చూసేదానివి'' సునీతకేమీ అర్థం కాలేదు. డిగ్రీ వరకూ చదువుకున్న సునీత క్లాస్‌మేట్స్ అందరితోనూ చనువుగా వుండేది. సహజంగా అందగత్తె. అందులోనూ కొంచెం తెలివైంది కావడం వలన అందరి దృష్టి ఆమె మీదనే వుండేది.

''నాకేం గుర్తు రావట్లేదు. సారీ! మీపేరు..?''

అట్నుంచి చిన్నగా నవ్వు.

''నీకు పెళ్ళైందటగా. అంత అందగత్తెవి. అతణ్ణెలా చేసుకున్నావ్?''

సునీతకా ప్రసంగం నచ్చలేదు. శంకర్ తనంత అందగాడు కాకపోయినా ఒడ్డూ పొడుగూ వున్న మనిషి. చక్కగానే వుంటాడు. అన్నిటికీ మించి మంచి మనసున్న మనిషి. ఆడదాని కంతకంటే ఇంకేం కావాలి?

''మీరు చాలా అనవసరంగా మాట్లాడుతున్నారు. మీకేదేనా పనివుంటే ఆయనొచ్చాక ఫోన్ చేయండి'' కోపాన్ని పళ్ళ బిగువున అణచుకొని చెప్పింది సునీత.

''అహ! అతనితో నాకేం పనిలేదు. నీతోనే మాట్లాడాలని, నీ గొంతు వినాలనీ!''

''వాట్ డూ యూ మీన్''

''అదే! యూ సీ సునీ! నేను నిన్ను సిన్సియర్‌గా ప్రేమించేవాణ్ణి. ప్రేమిస్తున్నాను కూడా. కానీ అనుకోకుండా నీకు పెళ్ళైపోయింది. ఇటీవలే నాక్కూడా మా అక్క కూతుర్నిచ్చి కట్టబెట్టారు. ఆమె నీ అంత బాగుండదనుకో..నీ అందమెక్కడ, అదెక్కడ! నువ్వు సరేనంటే..నీమీద ఆశ చావలేదు. ఎవరికీ ఏమీ తెలియాల్సిన పనీలేదు. నువ్వు పెళ్ళైనదానివే కాబట్టి నీకే యిబ్బందీ రాదు. గుట్టు చప్పుడు కాకుండా..'' ఏదో చెప్పసాగాడు. మరి భరించలేకపోయిందామె.

''షటప్ ఇడియట్! పిచ్చి పిచ్చిగా వుం ! మళ్ళీ ఎప్పుడైనా ఇలా ఫోన్‌లో మాట్లాడితే మర్యా వక్కదు. ఫోన్ పెట్టేయ్..'' అరిచి ఫోన్ పెట్టేసింది. అప్పటికే ఆమెకు చెమటలు పట్టాయి. ఆ గొంతెవ ఎంత గుర్తు చేసుకుందామన్నా సాధ్యం కాలేద. సునీత హృదయం భారమైంది.

శంకర్ వచ్చేక అతనితో ఆ విషయం చెప్పా నికి సంకోచించింది. ఏమో! అసలే కొత్త పురం. తన తలరాత బాగులేకపోతే అత లేనివి ఊహించుకునే ప్రమాదం వుంది. ఇ ఆలోచించి అప్పటికి వూరుకుంది.

మళ్ళీ రెండోసారి ఫోన్ వచ్చినపుడు ఒ నిశ్చయానికి వచ్చి, జరిగిన విషయం శంకర్ చెప్పడమే మంచిదనిపించింది. భయప తూనే, శంకర్ కూల్‌గా ఉన్నప్పుడు చెప్పిం అంతావిని శంకర్ నవ్వేశాడు.

''ఓస్. దీనికేనా అంత బాధపడుతున్నా అలాంటి ఫోన్లు ఈమధ్య సాధారణమై యాయి. అలాంటి వెధవలు చీకట్లో రా స్తారు. తగిల్తే అదృష్టం! నిజంగా భర్తంటే ఇ లేనివాళ్ళకీ, భర్తతో సుఖం లేనివాళ్ళకీ అదీ ఒ అవకాశమేగా!''

చివుక్కున తలెత్తి చూసింది సునీత. మళ్ళీ ఓ నవ్వు నవ్వి చెప్పాడు శంకర్.

''..టేకిట్ ఈజీ మై సునీ? యు ఆర్ బ్యూటిఫుల్. సో దోజార్ వెరీ కామన్. గివ్ దెమ్ అ అండ్ బీ ఛీర్‌ఫుల్ అయ్ సే! ఈసారి నేనున్నప్పుడు ఫోనొస్తే నాకు సైలెంట్‌గా ఇవ్వు. వాడి పని చెప్తా!''

సునీత తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది. ఆ గుండె ఆనందంతో పొంగిపోయింది. అంత మంచి ని ప్రసాదించినందుకు తల్లిదండ్రులకీ, దేవుడికీ సులోనే కృతజ్ఞతలు చెప్పుకుంది. ఆమె ఇంకా ఆ ంచడం చూసి–

''వదిలెయ్యమన్నాగా..! రద్దూ. ఆకలి స్తోంది!'' అని చెయ్యిపట్టి లాగాడు శంకర్. అప్పు భోజనం చేసిన అతని మాటలకీ, చేసిన చేష్టకీ, బాధ తా మరిచిపోయి సిగ్గుల మొగ్గైంది సునీత. తావి రిమధ్యా మూడో ప్రమేయం ఉండకూడదనుకున గాలి కూడా చొరవలేనంతగా దరిచేరిపోయింది.

★ ★ ★

ఆలోచిస్తున్న సునీతకి కారు హారన్ విని చి లేచి శంకర్‌కి ఎదురెళ్ళింది. ఆమె భుజం మీద చెయ్యేసి లోపలికెళ్ళాడు శంకర్. బ్రీఫ్‌కేసు టేబుల్ ద పెట్టి ఆమెవైపు చూసి ప్రశ్నించాడు.

''ఏంటీ సునీ! మళ్ళీ ఏమైంది?''

''మళ్ళీ ఆ రోగ్ ఫోన్ చేశాడండీ. ఏవేవ అర్థంకాని విధంగా వాగుతున్నాడు. నాకు భయంగా దండీ.''

''ఓస్! మళ్ళీ అదేనా! వదిలెయ్య న్నానుగా. నేనూ ఎన్నోసార్లు వాణ్ణి తిట్టాను. వాడి అడ్రస్ తెలుసుకోవడం వీలుకాలేదు. అప్పటికీ ఎక్ఛేంజిలో డా ట్రై చేశాను. మరి పట్టించుకోకు! ఈసారి ఆ గొంతు వినగానే ఫోన్ పెట్టే



సేయ్'' అని లోనికి వెళ్ళాడు శంకర్. ఓ నిట్టూర్పు విడిచి అనుసరించిందామె.

ఆ తర్వాత ఓ పదిసార్లు అలా ఫోన్ రావటం, శంకర్ చెప్పినట్లు ఫోన్ పెట్టెయ్యడం చేసేది. అలా ఆ బాధ నుండి తప్పించుకుని ఊపిరి పీల్చుకుంది సునీత.

★★★

''రేపు మా ఫ్రెండ్ ప్రసాద్ వస్తున్నాడు సునీ! ఫోన్ చేశాడు. ఓ నాల్రోజులుంటాడు. నాకు చాలా క్లోజ్'', ఒకరోజు చెప్పాడు శంకర్.

సునీత ఆనందంగా బుర్ర వూపింది.

''వాడు మనకేం అడ్డుకాదులే! అవతల గదిలో ఉంటాడు'' చిలిపిగా అన్నాడు.

సునీత సిగ్గుపడింది.

''పోదురూ'' అని దరిచేరింది.

ప్రసాద్ వచ్చేరోజు ఏదేనా స్పెషల్ డిష్ ప్రిపేర్ చేద్దామని వంటింట్లో బిజీగా వుంది సునీత. శంకర్ ఆఫీసు రూంలో కూర్చొని ఏవో ఫారాలు నింపుకుంటున్నాడు. ఇంతలో ఫోన్ రింగయింది. కిచెన్ కమ్ డైనింగ్ రూంలో ముందురోజే వేయించిన సెకండ్ సెట్ కూడా రింగయింది. మాటలు దాన్లోంచి ఎలా వినిపిస్తాయోనని ఉత్సుకతతో రిసీవరెత్తింది. అవతల్నుంచి కంఠం వినిపిస్తోంది.

''...సారీ శంకర్. నేను రావట్లేదు. అర్జెంట్‌గా మరో కేంపొచ్చి పడింది. వచ్చేనెలలో తప్పకుండా వస్తా! ఏమనుకోకే. బైది బై, నువ్వు చెప్పినట్లు చేశా. నువ్వనుమానించినట్లు మీ ఆవిడ ఫ్లెక్సిబుల్ కాదు. మంచిదే. ఈమధ్యన నా స్వరం వినగానే ఫోన్ పెట్టేస్తోంది. ఆర్ యూ సేటిస్‌ఫైడ్? బీ హేపీ! కానీ, రుమాలు నోట్లోపెట్టుకుని మాట్లాడలేక చచ్చాననుకో. ఫోన్ల బిల్లు బోల్డంతయింది. ఇవ్వటానికి సిద్ధంగా వుండు. మీ ఆవిడ తిట్లూ, నీ తిట్లూ భరించినందుకు డబుల్ పేమెంట్, కాక్‌టైల్ పార్టీతోసహా!..''

వంటింట్లోంచి వింటున్న సునీత అచేతనురాలయింది. బాహ్యస్పర్శ పోయినదానిలా రిసీవర్ జారవిడిచింది. ఆ మతిభ్రమణావస్థలోనే, ఆమెకు శంకర్‌లోని మరో మనిషి వికృతంగా దర్శనమిస్తున్నాడు భయంకరంగా!

★

**గోదావరి పద్మశ్రీ**